# కమల్‌రాజును గెలిపించండి..





బోనకల్లు : ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎర్రుపాలెం : జమలాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బోనకల్లు, అక్టోబర్30: కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ అభ్యర్థి లింగాల కమల్‌రాజును గెలిపించాలని మాజీ జడ్పీటీసీ బానోతు కొండ, బోనకల్లు సహకార సంఘం అధ్యక్షుడు చావా వెంకటేశ్వరరావు కోరారు. బోనకల్లులో బీఆర్ఎస్ అభ్యర్థి కమల్‌రాజు గెలుపు కోరుతూ మ్యానిఫెస్టో కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేసే కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ గెలుపుతో అభివృద్ధి మరింత ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు యార్లగడ్డ చిన్ననరసింహ, మహేశ్వరరావు, మోర్ల నరసింహారావు, శ్రీనివాసరావు, పోటు వెంకటేశ్వర్లు, తోటపల్లి హైమావతి, రమేశ్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

చింతకాని, అక్టోబర్ 30 : మధిర నియోజకవర్గంలో నిత్యం ప్రజలకు, నాయకులకు, అధికారులకు అందుబాటులో ఉండే ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్‌రాజ్‌ను గెలిపించాలని బీఆర్ఎస్ మండల కార్యదర్శి బొడ్డు వెంకట్రామారావు అన్నారు. బస్వాపురంలో బూత్, గ్రామ కమిటీ నాయకులతో కలిసి సోమవారం నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆయన మాట్లాడారు. నాగులవంచ గ్రామంలో ఏఎంసీ డైరెక్టర్ వంకాయలపాటి వెంకటలచ్చయ్య ఆధ్వర్యంలో శివాలయం, రామాలయంలో పూజలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో నాయకులు కొల్లి బాబు, బొడ్డు శ్రీను, సిలివేరు సైదులు, అంబటి వెంకటి, సైదేశ్వరరావు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



ముదిగొండ : నాయకుల ఇంటింటి ప్రచారం

ముదిగొండ, అక్టోబర్ 30 : గోకినేపల్లిలో మండల మాజీ అధ్యక్షుడు మీగడ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను గ్రామస్తులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, బంక మల్లయ్య, పయ్యావుల వెంకటేశ్వర్లు, శరత్‌బాబు, రవికాంత్, మెట్టెల క్షత్రయ్య, బొల్లికొండ రామారావు, వెంకట నారాయణ, మీగడ సుధాకర్, నాగరాజు, వంశి, నాగార్జున, సాయి, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం, అక్టోబర్ 30: బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ అభ్యర్థి లింగాల కమల్‌రాజు గెలుపు కోరుతూ సోమవారం జమలాపురంలో మధిర ఏఎంసీ మాజీచైర్మన్ చావా రామకృష్ణ, మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు బూత్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఇంటింటికి తిరిగి డోర్‌పోస్టర్లను అంటిస్తూ కారు గుర్తుపై ఓటు వేసి కమల్‌రాజును గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దేవరకొండ శిరీష, శీలం కవిత, అప్పారావు, మూల్పూరి స్వప్న, శ్రీనివాసరావు, శైలజ, పవన్, కిశోర్‌బాబు, రవి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.





చింతకాని: నాగులవంచ, బస్వాపురం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు

## 120 గ్రాముల బంగారం పట్టివేత

ముదిగొండ, అక్టోబర్ 30 : మండల శివారులోని ఆంధ్రా సరిహద్దు వద్ద 120 గ్రాముల బంగారాన్ని పోలీసులు పట్టుకున్న సంఘటన చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెలితే .. మండలానికి ఆంధ్రా సరిహద్దు ఉన్న వల్లభి గ్రామ శివారులో ముదిగొండ పోలీసులు గతంలోనే చెక్‌పోస్టు ఏర్పాటు చేశారు. సోమవారం ఆంధ్రా నుంచి వస్తున్న వాహనాలు తనిఖీ చేస్తుండగా ఓ వాహనదారుడి వద్ద 120 గ్రాముల బంగారు ముక్కు పుడకలు, ఉంగరాలను గుర్తించారు. వీటిని ఖమ్మానికి తీసుకెళ్తుండగా ఎలాంటి పత్రాలు లేకపోవడంతో సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. వీటి విలువ 6.09 లక్షలు ఉంటుందని, సరైన పత్రాలు చూపి తీసుకెళ్లొచ్చని ఎస్సై నరేశ్ చెప్పారు.

## పోలింగ్‌లో పొరపాట్లు జరగొద్దు..



మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి అశోక్‌చక్రవర్తి

సత్తుపల్లి టౌన్, అక్టోబర్ 30 : చిన్న పొరపాటు కూడా లేకుండా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత ఎన్నికల అధికారులపై ఉందని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో అశోక చక్రవర్తి అన్నారు. సోమవారం సత్తుపల్లి పట్టణంలోని జేవీఆర్ డిగ్రీ కళాశాలలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి నియమించిన పీవోలకు, ఏపీవోలకు శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జిల్లా మాస్టర్ ట్రైనర్ శ్రీరామ్, జిల్లా ట్రైనింగ్ మోడల్ అధికారి విజయనిర్మల సందర్శించగా ఏఆర్‌వో యోగేశ్వరరావు మాస్టర్ ట్రైనర్ ఎస్. మధుసూదనాచార్యులు, చెన్నకేశవరెడ్డి, హరికిరణ్, ఎంసీహెచ్ సుదర్శన్, పి.సత్యం తదితరులు పాల్గొన్నారు.

## 15వ బెటాలియన్‌లో ఓపెన్‌హౌస్



విద్యార్థులకు ఆయుధాలు చూపుతున్న అధికారి

సత్తుపల్లి రూరల్, అక్టోబర్ 30 : గంగారం 15వ బెటాలియన్‌లో పోలీస్ ఫ్లాగ్ డే దినోత్సవంలో భాగంగా సోమవారం ఓపెన్‌హౌస్ కార్యక్రమం నిర్వహించారు. బెటాలియన్‌లోని వివిధ రకాల అత్యాధునికమైన ఆయుధాలు, తుపాకుల పనితీరును విద్యార్థులకు వివరించారు. కమాండెంట్ వెంకటరాములు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పిల్లలు అన్నిరకాల ఆయుధాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో సహాయ దళాధిపతులు నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, బెటాలియన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీట్లు ఇవ్వకపోతే పాలేరులో పోటీ : సీపీఎం

తిరుమలాయపాలెం, అక్టోబర్ 30: పొత్తుల్లో భాగంగా కాంగ్రెస్ తమకు మిర్యాలగూడ, వైరా సీట్లు కేటాయించకపోతే వామపక్ష లౌకికవాద శక్తులతో కలిసి తాము పాలేరులో పోటికి దిగుతామని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం జరిగిన ఆ పార్టీ మండలస్థాయి నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆ పార్టీ స్పందించకపోతే ఉమ్మడి జిల్లాలో తమకు బలమున్న స్థానాల్లో పోటీ చేస్తామని ప్రకటించారు. నాయకులు బుగ్గవీటి సరళ, కొమ్ము శ్రీను, షేక్ బషీరుద్దీన్, అంగిరేకుల నర్సయ్య, తుళ్లూరి నాగేశ్వరావు, బంగి రమేశ్ పాల్గొన్నారు.

## పువ్వాడ వసంతలక్ష్మి ఇంటింటి ప్రచారం

ఖమ్మం, అక్టోబర్ 30: ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సతీమణి వసంతలక్ష్మి సోమవారం ఖమ్మం 55వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఖమ్మాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన తన భర్తకు హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఖమ్మంలో జరిగిన అభివృద్ధి గురించి వివరించారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో తన భర్త నగరాన్ని తీర్చిదిద్దారని అన్నారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు మోతారపు శ్రావణి, సుధాకర్, కొల్లు పద్మ, షేక్ షకీనా తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న పువ్వాడ వసంతలక్ష్మి

## ఎన్నికల నిబంధనలు పాటించాలి

చింతకాని, అక్టోబర్ 30 : వాహనదారులు ఎన్నికల నియమావళిని పాటించాలని ఎస్సై రాజేందర్ తెలిపారు. నాగులవంచ వద్ద వాహనాల తనిఖీ నిర్వహించి మాట్లాడారు. సరైన ధృవపత్రాలు లేనిచో నగదును సీజ్ చేసే అధికారం తమకు ఉన్నదని ఎస్సై తెలిపారు.

## బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

ఎర్రుపాలెం, అక్టోబర్ 30: నారాయణపురం గ్రామానికి చెందిన పామర్తి సరోజిని ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులుసోమవారం పరామర్శించారు. నాయకులు చావా రామకృష్ణ, పంబి సాంబశివరావు, మొగిలి అప్పారావు, మూల్పూరి స్వప్న, కామిశెట్టి పవన్, దేవరకొండ చిరంజీవి, సురేశ్, వెంకటేశ్వర్లు, చిన్నబాబు, రాజశేఖర్, రంగయ్య, వేముల శ్రీను తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

ఎర్రుపాలెం, అక్టోబర్30: నారాయణపురం గ్రామానికి చెందిన పత్తిపాటి అచ్చమ్మ సోమవారం మృతిచెందారు. బీఆర్ఎస్ నాయకులు ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. ఆమె దహన సంస్కారాలకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సాంబశివరావు రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. సింహాద్రి, వెంకటేశ్వరరావు, వేమిరెడ్డి బ్రహ్మానందరెడ్డి, అంబటి నాగేశ్వరరావు, చిన్నవెంకయ్య, గురజాల నాగరాజు తదితరులు ఉన్నారు.

# ఎన్నికలకు ప్రజలు సహకరించాలి





బోనకల్లు : శాంతిర్యాలీలో పాల్గొన్న సీఐ, ఎస్సైలు, పెనుబల్లి : వీ.ఎం.బంజరలో పోలీసు అధికారులు, సిబ్బంది ర్యాలీ

బోనకల్లు, అక్టోబర్ 30: ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు పోలీసులకు సహకరించాలని ఖమ్మం క్రైం ఏసీపీ టీ.రవి అన్నారు. బోనకల్లు, రావినూతల, గోవిందాపురం-ఎల్ గ్రామాల్లో సోమవారం పోలీసులు నిర్వహించిన శాంతి ర్యాలీలో ఆయన మాట్లాడారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో మధిర సీఐ వసంత్‌కుమార్, ఎస్సైలు సాయికుమార్, సురేశ్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

పెనుబల్లి, అక్టోబర్ 30: ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు పోలీసులకు సహకరించాలని కల్లూరు ఏసీపీ రామాంజనేయులు అన్నారు. వీ.ఎం.బంజర గ్రామంలో కేంద్ర బలగాలు, స్థానిక పోలీసులు కలిసి సోమవారం నిర్వహించిన శాంతి ర్యాలీలో మాట్లాడారు. గ్రామాల్లో ఎవరైనా అల్లర్లకు పాల్పడితే కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటపాటలతో ఆనందంగా గడపాలి



చెస్ పోటీలను ప్రారంభిస్తున్న చెంచిరెడ్డి

సత్తుపల్లి టౌన్, అక్టోబర్ 30 : ఉద్యోగం నుంచి విరమణ చేసినంత మాత్రాన జీవితం పూర్తయినట్లు కాదని, విశ్రాంత జీవితాన్ని ఆటపాటలతో ఆనందంగా గడపవచ్చని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘంజిల్లా అసోసియేట్ అధ్యక్షుడు వి.చెంచిరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని సంఘ కార్యాలయంలో సత్తుపల్లి యూనిట్ స్థాయిలో విశ్రాంత ఉద్యోగుల ఆటల పోటీలను ప్రారంభించి మాట్లాడారు. విశ్రాంత ఉద్యోగులకు క్యారమ్స్, చెస్, పాట లు, కవితా రచన, మ్యూజికల్ చైర్స్, స్లో వాకింగ్ తదితర పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ బాధ్యులు కేశవరెడ్డి, బద్రుద్దీన్, సాంబశివరెడ్డి, బూరుగు దాసు, వాణి, కమలకుమారి, ప్రభుదాసు, రమణమూర్తి, మల్లికార్జునరావు, యోగానందం, రవిమోహన్, మధుసూదన్‌రాజు పాల్గొన్నారు.